జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 1 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 7

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- పినపాక నియోజక వర్గ అభివృద్ధి దిశగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కీలక ముందడుగు
- మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందజేసిన పాయం



4 లో...



# ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభల నిర్వహణ

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 31,ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో ప్రజాపాలన ప్రతిబింబించే విధంగా గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులకు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామ కృష్ణా రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభల నిర్వహణ ఒకే విధానంలో ఉండాలని, గ్రామ సభలకు వార్డు సభ్యుల నుండి ఎంపీ, ఎమ్మెల్యేల వరకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశంతో పాటు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గిరిజన రైతులకు

మిగతా 2 లో...




## యాసంగి ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేయాలి


### జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 31,ప్రజా జ్యోతి:** యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలసి కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు–కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,87,309 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉందని ,అందులో సన్న రకం 1,35,365 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 51,944 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 168 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ధాన్యాన్ని ఏ, బి గ్రేడ్‌లుగా విభజించి మద్దతు ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389, బి గ్రేడ్‌కు రూ. 2369 ధరలు

మిగతా 2 లో...

## 25 మంది మావోయిస్టుల లొంగుబాటు

- లొంగిపోయిన మావోయిస్టుల్లో 12 మంది మహిళలు
- లొంగిపోయిన మావోయిస్టులపై 1.47 కోట్ల రివార్డ్
- రూ.14.06 కోట్ల నగదు స్వాధీనం
- 7.20 కిలోల బంగారం ,93 ప్రమాదకర ఆయుధాలు స్వాధీనం



2 లో...



## తాటి ముంజ... భలే మజా...

3 లో..

- వేసవి తాపానికి ఉపశమనం
- మార్కెట్ లోకి వస్తున్న తాటి ముంజలు!
- ఆరోగ్యానికి ఎంతో మేలు

తాటి ముంజలనగానే నోట్లో నీళ్లూరుతామ్... వీటిని ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఈమండే ఎండల్లో చల్లని ముంజలు తింటే ఆ మాజానే వేరు. వేసవి తాపానికి ఉపశమనం. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఒకప్పుడు పల్లెల్లో పుష్కలంగా దొరికే తాటి ముంజలు ప్రస్తుతం పట్నాల్లో సైతం లభిస్తున్నాయి. ఇప్పటికే మార్కెట్ లోకి వచ్చేశాయి.

● ఇల్లందు, ప్రజాజ్యోతి

## యాసంగి ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

నిర్ణయించగా, సన్న రకం వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ ఇవ్వబడుతుందని వెల్లడించారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, హమాలీలు ఎండబారకుండా టెంట్లు, షెడ్ నెట్‌లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి తగిన నీడ కల్పించాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణ కోసం క్రాప్ బుకింగ్ ఆధారంగా రైతులకు టోకెన్లు జారీ చేయాలని, అవసరమైన ఏర్పాట్లపై చెక్‌లిస్ట్ జారీ చేసి, దాని ప్రకారం చర్యలు తీసుకొని ధృవీకరణ నివేదికలు సమర్పించాలని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా జిల్లాలో చెక్‌పోస్టుల ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు ఆన్‌లైన్ నమోదు చేసి రైస్ మిల్లులకు తరలించాలని, రవాణాలో జాప్యం జరగకుండా మిల్లర్లు చర్యలు తీసుకోవాలని కోరారు, ధాన్యం విక్రయాలపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే రైతులకు మెరుగైన ధర లభిస్తుందని, రైతులను సన్నద్ధం చేయాలని సూచించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత సెంటర్ ఇన్‌చార్జ్‌లు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ధాన్యం విక్రయానికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు, బ్యాంక్ వివరాలు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు. ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచులు సరిపడా నిల్వలో ఉంచి, ఆన్‌లైన్ నమోదు చేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలని, వాటి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, మాయిశ్చర్ మీటర్లు సిద్ధంగా ఉంచాలని, బ్యానర్ల ద్వారా మద్దతు ధరలు, నాణ్యతా ప్రమాణాలు, అధికారుల సంప్రదింపు వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. సన్న వడ్లు, దొడ్డు వడ్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో ఐరిస్ స్కానర్ ద్వారా మాత్రమే ప్రక్రియ పూర్తి అవుతుందని, డేటా ఎంట్రీ సమయంలో రైతు తప్పనిసరిగా హాజరుగా ఉండాలని తెలిపారు. తూకపు పరికరాలను తనిఖీ చేసి సీల్స్ వేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్ బాబు , పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ , వ్యవసాయ అధికారి బాబురావు, తూనికలు–కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను అరికడదాం..

- **ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు**




**టేకులపల్లి,మార్చి 31, ప్రజాజ్యోతి:** ప్రతీఒక్కరు స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు అన్నారు.మంగళవారం కోయగూడెం కేఓసీలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యానారాయణ,ఎస్ఐ రాజేందర్,బోడుఎస్ఐ పి.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అరైవ్.. అలైవ్ కార్యక్రమం నిర్వహించారు.రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవ గాహన కల్పించేందుకు అరైవ్..అలైవ్ 2026 ఏర్పాటు చేసినట్లు డిఎస్పి తెలిపారు.టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. డ్రైవింగ్లో స్వీయ క్రమశిక్షణ ఉంటే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చు అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.కే ఓ సి మేనేజర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఓబి లోని కార్మికులు డ్రైవింగ్ లో పలు నిబంధన లు పాటించి, క్షేమంగా ఇంటికి చేరాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఓబి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి...)

ఉచిత పంపు సెట్లు వంటి పథకాల లబ్ధిదారులను గ్రామసభలో మాట్లాడేలా చేయాలని తెలిపారు . జూన్ 2 నుండి ప్రారంభించనున్న ఇందిరమ్మ జీవిత భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, పాలు, రాగి జావా పంపిణీ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలపై ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని, సాంస్కృతిక శాఖ కళాకారుల ద్వారా పథకాలపై అవగాహన పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. సీఎస్ కే. రామకృష్ణారావు మాట్లాడుతూ మార్చి 6 నుండి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, పారిశుద్ధ్య కార్యక్రమాలకు మంచి స్పందన లభించిందని తెలిపారు. అదే స్ఫూర్తితో గ్రామ, వార్డు



సభలను విజయవంతంగా నిర్వహించాలని, ప్రతి జిల్లాలో గ్రామసభల నిర్వహణపై నివేదికలు అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. గ్రామసభలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు, గ్రామ సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను తెలియజేయాలని సూచించారు. మున్సిపాలిటీ వార్డుల్లో కూడా ఇలాంటి సభలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుత బడ్జెట్‌లో ప్రతిపాదించిన పథకాల మార్గదర్శకాలను కూడా ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి వారి నుంచి అవసరమైన సలహాలు, సూచనలు స్వీకరించాలన్నారు. జిల్లా, డివిజన్, మండలం, గ్రామస్థాయి వరకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో చేపట్టిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో వార్డు సభలను నిర్వహించి ప్రజలకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సభలకు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 2న అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించాలని, ముందస్తు షెడ్యూల్ సిద్ధం చేసి సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు .గ్రామసభల్లో లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించి, జాబితాలను ప్రజలకు చదివి వినిపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జేడ్పిసిఈఓ నాగలక్ష్మి, సి పి ఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారిబాబురావు, వైద్య శాఖ అధికారులు తుకారాం రాథోడ్, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా, డి పి ఓ సుధీర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 25 మంది మావోయిస్టుల లొంగుబాటు

**చర్ల, మార్చ్ 31:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ లో మంగళవారం "పూనా మార్గేం – పునర్వాసం ద్వారా పునర్జీవనం" కార్యక్రమం కింద బస్తర్ రేంజ్ ఐజీ శ్రీ సుందరరాజ్ పి., సీఆర్పీఎఫ్ డీఐజీ బి.ఎస్. నేగి, బీజాపూర్ ఎస్పీ డా. జితేంద్ర కుమార్ యాదవ్ ఇతర అధికారుల ముందు డి కె ఎస్ జెడ్ సి కు చెందిన 25 మంది మావోయిస్టు కేడర్లు 12 మహిళలు సహా జనజీవన స్రవంతి లోకి వచ్చారు . దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ డి కె ఎస్ జెడ్ సి కు చెందిన ఈ 25 మందిపై మొత్తం రూ.1.47 కోట్ల రివార్డ్ ప్రకటించారు. మావోయిస్టు చరిత్రలోనే అతిపెద్ద రికవరీ మొత్తం రూ.14.06 కోట్ల స్వాధీనం; ఇందులో రూ.2.90 కోట్లు నగదు, రూ.11.16 కోట్ల విలువైన 7.20 కిలోల బంగారం ఉన్నాయి అని అధికారులు అన్నారు . ఎల్ ఏం జి , ఏ కె –47, ఎస్ ఎల్ ఆర్ , ఇన్సాస్ వంటి మొత్తం 93 ప్రమాదకర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. పునర్వాసానికి చివరి రోజున ఇద్దరు సి వై పీ సి , ఒక డి వి సి ఏం , 07 బెటాలియన్/కంపెనీ సభ్యులు, నలుగులు పీ పీ సి ఏం , ఆరుగురు ఏ సి ఏం , ఐదుగురు పార్టీ సభ్యులు లొంగిపోయారు. 01 జనవరి 2024 నుండి 31 మార్చి 2026 వరకు బీజాపూర్ జిల్లాలో మొత్తం 1003 మంది మావోయిస్టులు పునర్వాసం పొందారు అని గతంలో రూ.5.37 కోట్ల స్వాధీనం కాగా, ఇప్పుడు మొత్తం రూ.19.43 కోట్ల స్వాధీనం జరిగింది అని ఇందులో రూ.6.63 కోట్లు నగదు రూ.12.80 కోట్ల విలువైన 8.20 కిలోల బంగారం ఉన్నాయి అని అధికారులు అన్నారు . లొంగిపోయిన మావోయిస్టులలో సి వై పీ సి మంగళ్ కోర్సా (మోటూ), సి వై పీ సి ఆకాశ్ (ఫాగు ఉయికా), డి వి సి ఏం శంకర్ ముచాకీ, ఏ సి ఏం రాజు రయ్యం, ఏ సి ఏం పాళే కురసం వంటి సీనియర్ కేడర్లు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం విధానాల ప్రకారం లొంగిపోయిన కేడర్లకు పునర్వాసం, భద్రత గౌరవప్రదమైన జీవితం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు అని అధికారులు అన్నారు. స్వాధీనం అయిన ఆయుధాలు: నాలుగు ఏ కె –47 రైఫిల్స్,తొమ్మిది ఎస్ ఎల్ ఆర్ రైఫిల్స్,ఒక ఇన్సాస్ ఎల్ ఏం జి,ఏడు ఇన్సాస్ రైఫిల్స్ ఒక కార్బైన్, పన్నెండు 303 రైఫిల్స్,ఒక 8ఏం ఏం పిస్టల్,ఏడు సింగిల్ షాట్,23 బి జి ఎల్ లాంచర్లు,మూడు (315బోర్), 14 (12 బోర్) మొత్తం 93 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ముఖ్య కేడర్ల వివరాలు: మంగళ్ కోర్సా (మోటూ) వయస్సు: 42 సంవత్సరాలు పదవి: సి వై పీ సి ఏం



ప్లాటూన్ నం. ఒకటి కమాండర్ రివార్డ్ రూ.8 లక్షలు ఆయుధం ఏ కె –47 1997లో సంస్థలో చేరి పలు కీలక దాడులు, అంబుష్‌లలో పాల్గొన్నాడు. ఆకాశ్ (ఫాగు ఉయికా): వయస్సు: 38 సంవత్సరాలు పదవి: సి వై పీ సి ఏం , ప్లాటూన్ నం. 02 కమాండర్ రివార్డ్ రూ.8 లక్షలు ఆయుధం ఏ కె –47 2004లో చేరి వివిధ స్థాయిల్లో పనిచేశాడు. శంకర్ ముచాకీ: వయస్సు: 33 సంవత్సరాలు పదవి డి వి సి ఏం , ప్లాటూన్ నం. 12 కమాండర్ రివార్డ్ రూ.8 లక్షలు ఆయుధం ఏ కె –47 2003లో చేరి పలు ఎన్‌కౌంటర్లు, ఐ ఈ డి దాడుల్లో పాల్గొన్నాడు. పాళే కురసం (కమ్లీ కురసం): వయస్సు: 40 సంవత్సరాలు పదవి ఏ సి ఏం ఆయుధం:ఇన్సాస్ రైఫిల్ 2000లో చేరి అనేక ముఖ్య ఈ పాల్గొన్నారు. ఈ సందర్భగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ద్వారా హింసను విడిచిపెట్టి తిరిగి వచ్చిన యువతకు పునర్వాసం,భద్రత, గౌరవప్రదమైన జీవనం,అందించబడుతుంది అని ఈ ప్రాంతంలో శాంతి, అభివృద్ధి, నమ్మకం పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది అని మిగిలిన మావోయిస్టులు కూడా హింసను విడిచి, ఆయుధాలను సమర్పించి జనజీవన స్రవంతి లోకి రావాలి అని ప్రభుత్వం వారి భవిష్యత్తు కోసం పూర్తిగా కట్టుబడి ఉంది అని అన్నారు . భద్రతా బలగాల పాత్ర పోషించాయని డి ఆర్ జి , జిల్లా బలగాలు, ఎస్ టి ఎఫ్, కోబ్రా, సి ఆర్ పీ ఎఫ్ వంటి బలగాలు ఈ విజయానికి కీలకంగా పనిచేశాయి అని అన్నారు . లొంగిపోయిన కేడర్లకు ప్రభుత్వం ఆర్థిక సహాయం,నైపుణ్యాభివృద్ధి శిక్షణ, నివాసం, విద్య,ఉపాధి అవకాశాలు అందిస్తుంది అని సమాజంలో స్థిరంగా స్థిరపడేందుకు జిల్లా పరిపాలన పోలీసులు నిరంతరం సహకారం అందిస్తారు అని అన్నారు .

## క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్సై విజయసింహారెడ్డి

**అన్నపురెడ్డిపల్లి, మార్చి 31,ప్రజా జ్యోతి:** ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న క్రికెట్ పోటీల నేపథ్యంలో అన్నపురెడ్డిపల్లి మండల యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై విజయసింహారెడ్డి సూచించారు. క్రికెట్ మ్యాచ్‌ల పేరుతో బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మండల పరిధిలో కొంతమంది యువకులు డబ్బు ఆశతో బెట్టింగ్‌ల వైపు మొగ్గుచూపుతున్నట్లు పోలీసులకు సమాచారం అందుతున్నదని తెలిపారు. ఇటువంటి అక్రమ చర్యలు చట్టపరంగా నేరమని, ఎవరు పాల్పడినా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. క్రికెట్ మ్యాచ్‌లను కేవలం వినోదంగా మాత్రమే చూడాలని, ఆర్థిక లాభాల కోసం తప్పు మార్గాలను ఆశ్రయించవద్దని యువతకు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టి, చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని కోరారు. పోలీసు శాఖ ఈ అంశంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బెట్టింగ్ నిర్వహించినా, అందులో పాల్గొన్నా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బాధ్యతగా ప్రవర్తించాలని, చట్టాలను గౌరవించాలని ఎస్సై సూచించారు. క్రీడలను క్రీడలుగానే ఆస్వాదిస్తూ సక్రమ మార్గంలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా తెలిపారు.



# తాటి ముంజ... భలే మజా...



- వేసవి తాపానికి ఉపశమనం
- మార్కెట్ లోకి వస్తున్న తాటి ముంజలు!
- ఆరోగ్యానికి ఎంతో మేలు

**తాటి ముంజలనగానే నోట్లో నీళ్లూరుతామ్... వీటిని ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఈమండే ఎండల్లో చల్లని ముంజలు తింటే ఆ మాజానే వేరు. వేసవి తాపానికి ఉపశమనం. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఒకప్పుడు పల్లెల్లో పుష్కలంగా దొరికే తాటి ముంజలు ప్రస్తుతం పట్నాల్లో సైతం లభిస్తున్నాయి. ఇప్పటికే మార్కెట్ లోకి వచ్చేశాయి.**

● ఇల్లందు, ప్రజాజ్యోతి

నగరాలు, పట్టణాల్లో రహదారుల వెంబడి కుప్పలు కుప్పలుగా పోసి అమ్ముతున్నారు. లేత ముంజలు రూ. 20ఒకటి, ముదిరినవి రూ.25రెండు చొప్పున విక్రయిస్తున్నారు. ఎండా కాలం వచ్చిందంటే చాలు పల్లె, పట్నం అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా తెల్లతెల్ల ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ కనిపిస్తాయి.. నోరూరిస్తాయి. తెలంగాణలో తాటి కల్లు ఎంత ఘనమో..తాటి ముంజలు కూడా అంతే ఘనమే. తాటి ముంజలకు అంతర్జాతీయగాను పేరుంది. "ఐస్ ఆపిల్స్" అంటూ ఆపిల్ పండ్లకు సరిసమానమైన స్థానం ఇచ్చారు. తాటి ముంజల్ని తాటికన్నులు అని అంటారు. పోషకాల్లో మేటి అయిన ముంజల ముచ్చట్లు.







### ››› తక్షణ ఎనర్జీ!

వేసవి అంటేనే మండే ఎండలు. భానుడి ప్రతాపం నుంచి బయట పడేందుకు రకరకాల దారులు వెతుకుతుంటారు. కడుపులో చల్లచల్లగా ఎం వేద్దామా అని ఎదురు చూస్తుంటారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు ఓ చక్కటి పరిష్కారం తాటి ముంజలు. వీటిలో నీటి శాతం పుష్కలం. నాలుగు ముంజలు గుటుక్కుమనిపిస్తే డీ హైడ్రేషన్ సమస్యే ఉండదని నిపుణులు తేల్చారు. అదనంగా తక్షణ ఎనర్జీ.

### ››› తాటి ముంజల వల్ల మేలు అంతా ఇంతా కాదు

మన దాహార్తిని తీర్చి, శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయి. ఎన్నో పోషకాలను అందిస్తాయి. తాటి ముంజల్లో విటమిన్–బి, ఐరన్, కాల్షియం పుష్కలం. వీటిలోని నీరు అధిక బరువు సమస్యను పరిష్కరించడంలో సాయపడుతుంది. వికారం, వాంతులు వంటి లక్షణాలు ఇబ్బంది పెడుతున్నప్పుడు తాటి ముంజలను తినడం వల్ల ఉపశమనం లభిస్తుంది. కొంతమందికి ఎండాకాలం మొహం మీద పొక్కులు వస్తుంటాయి. ముంజలను కనుక తింటే ఆ ఇబ్బంది ఉండదని నిపుణులు పేర్కొంటున్నారు. తాటి ముంజలకు ఔషదగుణం ఉంది. లివర్ సమస్యలు నియంత్రణలోకి వస్తాయి. వీటిలోని పొటాషియం శరీరంలోని వ్యర్థాలను తొలగిస్తుంది. ఒంట్లోని ఉష్ణోగ్రత తగ్గుముఖం పడుతుంది. జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లలకు, వయసు పైబడిన వారికి ముంజలు మరింత మంచి ఆహారం.

### ››› పొట్టు తీయకుండా తినాలి!

చాలా మంది ముంజల పైన పొట్టులాగా ఉండే పైపొర తీసేసి తింటారు. కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయి. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అవి చాలా అవసరం. అలాగే ఈ పొట్టు వల్లే శరీరానికి ఎక్కువ చలువ చేస్తుంది. కాబట్టి తాటి ముంజలను పొట్టు తీయకుండా తింటేనే ఆరోగ్యానికి మంచిది. కొబ్బరిని ఇష్టపడే వారందరూ తాటి ముంజలను కూడా ఇష్టపడతారు. దీని రుచి లేత కొబ్బరి మాధుర్యాన్ని తలపిస్తుంది. అలసిన వేళ ముంజలు మహా శక్తినిస్తాయి. ఇంకెందుకు ఆలస్యం చేయకుండా ఈ వేసవిలో తాటి ముంజలను తిని ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.

## ఆశా వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు...**

**సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు**




**ములకలపల్లి, మార్చి 31, ప్రజాజ్యోతి:** ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణిచివేయలని చూస్తే సహించేది లేదని తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి,సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రము లోని సిఐటియు ఆధ్వర్యంలో తాహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాహశీల్దార్ భాగ్యలక్ష్మి కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడారు. మార్చి 28న హైద్రాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు వేళ్తున్న ఆశా వర్కర్లలను అడ్డుకోవటానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్ల లను పోలీసు అరెస్టు చేసి కేసులు బనాయించి పోలీసు స్టేషన్ లలో నిర్బంధించారన్నారు. అక్రమ అరెస్టుల తో ఆశా వర్కర్ల పోరాటాలు ఆపలేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్ల కు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసి, వారిని ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలతోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల పోరాటాన్ని రాష్ట్ర అక్రమ అరెస్టులతో అణిచి వేయాలని చూస్తే అరెస్టులకు, పోలీసు కేసులకు బ్రయపడే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షురాలు నల్లి సూజాత, లాలుబీ, కోడిమే ఇందిరా, కురం నాగలక్ష్మి, మాణిక్యమ్మ,మీనా,పావని, వాగ్గేల ఫభారతి, పద్మ, లలిత, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన ఓట్లను గుర్తించేందుకే సర్ కార్యక్రమం: తహసీల్దార్



**పినపాక,మార్చి 31 (ప్రజాజ్యోతి):** నిజమైన ఓటర్లను గుర్తించి ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకే సర్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తహసీల్దార్ గోపాల కృష్ణ తెలిపారు. మంగళవారం పినపాక రైతు వేదికలో బిఎల్వోలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఉన్న లోపాలను సరిదిద్దడం, డూప్లికేట్ ఓట్లను తొలగించడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ముఖ్య లక్ష్యమని చెప్పారు.ప్రజలు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైతే సవరణలు చేయించుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తహసీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు, సెక్రటరీలు , అంగన్వాడీలు పాల్గొన్నారు

# ఆదివాసి సమస్యలపై గలమెత్తిన కలం

- మావోయిస్టు ఉద్యమం నుంచి సమాజ సేవ వరకు
- ఆయన ప్రస్థానం అజరామరం
- గుండెపోటుతో జర్నలిస్టు క్రాంతి కన్ను మూత

**ములకలపల్లి , మార్చి 31, ప్రజాజ్యోతి :** మావోయిస్టు ఉద్యమం నుంచి సమాజసేవ వరకు సాగిన ఆయన ప్రస్థానంలో నిరంతరం ఆదివాసి సమస్యలపై గలమెత్తిన కలం కార్మికుడు, మాజీ మావోయిస్టుగా, సామాజిక కార్యకర్తగా పాత్రికేయుడిగా బహుముఖ ప్రజ్ఞను చాటుకున్న పోతుగంటి క్రాంతి అలియాస్ బ్రహ్మం ఇక లేరు అనే వార్త ప్రజలతోపాటు సహచర పాత్రికే మిత్రులను తీవ్ర విషాదానికి గురి చేసింది. ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఉన్న మండలానికి చెందిన పోతుగంటి క్రాంతి గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడంతో మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రజలు పాత్రికేయు మిత్రులు సంతాపం ప్రకటించారు. మార్క్సిస్ట్ భావజాలానికి ఆకర్షితుడై నక్సలైట్ గా పనిచేసిన





క్రాంతి తదుపరి జనజీవన స్రవంతిలో కలిసి ఆదివాసి గిరిజనుల సంరక్షణ,సంక్షేమం కోసం సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని తన పోరాటపటిమని కొనసాగించారు. ఆదివాసి జీవన విధానాన్ని వారి స్థితిగతులను ప్రపంచానికి పరిచయం చేయాలని లక్ష్యంతో యూట్యూబ్ ఛానల్ స్థాపించి ఆదివాసీ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రజలకు చేరువ చేయడంలో విశేష కృషి చేశారు. ఆదివాసి గిరిజనుల సమస్యలపై స్వరమై వినిపించిన గొంతు మూగబోయిన వార్త తెలుసుకున్న పలువురు పార్టీల నాయకులు పాత్రికేయులు అధికారులు హాజరై ఆయన పార్ధివ దేహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బత్తుల అంజి, సిపిఐ నాయకులు నారాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మరణంలోను జీవించిన ఆయన ఆశయం

జర్నలిస్టు క్రాంతి మరణించిన ఆయన ఆశయనికి మరణం లేదని నిరూపించారు. క్రాంతి మరణ వార్త తెలుసుకున్న మేము సైతం ఫౌండేషన్ సభ్యులు డా. అగర్వాల్ ఐ బ్యాంకు సహకారంతో కుటుంబ సభ్యులను సంప్రదించగా వారు నేత్ర దానానికి అంగీకరించారు కళ్ళు లేని ఇద్దరు అందులకు క్రాంతి చూపునివ్వనన్నారు మరణములో కూడా మరో ఇద్దరికి చూపును ప్రసాదించిన ఆయన ఆశయాన్నిపలువురు కొనియాడుతున్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- పినపాక నియోజకవర్గ అభివృద్ధి దిశగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కీలక ముందడుగు
- మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందజేసిన పాయం



**మణుగూరు, మార్చి 31, (ప్రజా జ్యోతి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను పాయం వెంకటేశ్వర్లు మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేశారు.

**రవాణా కనెక్టివిటీ :** రవాణా కనెక్టివిటీలో భాగంగా మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకాగూడెం, గుండాల, ఆళ్లపల్లి, బూర్గంపహాడ్ మండలాల్లోని మారుమూల ఏజెన్సీ గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రోడ్ల నిర్మాణం, హై లెవల్ బ్రిడ్జిల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**అంగన్‌వాడీ భవనాల నిర్మాణం :** అంగన్‌వాడీ భవనాలు సుమారు 173 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న నేపథ్యంలో వాటికి శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేయాలని కోరారు.

**ఖాళీల భర్తీ, వేతనాలు :** అంగన్‌వాడీ టీచర్ల ఖాళీలను గుర్తించి తక్షణమే భర్తీ చేయడంతో పాటు వారి వేతనాలను పెంచి, సమస్యలను పరిష్కరించాలని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు.

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమర్పించిన వినతిపై సీతక్క సానుకూలంగా స్పందించారని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రోడ్లు, బ్రిడ్జిలు, అంగన్‌వాడీ భవనాలు మరియు టీచర్ల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

## మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా పాటించాలి

- జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్స్ యస్. కె. సైదులు, ఏ. నాగరాజా శేఖర్





**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 31,ప్రజాజ్యోతి:** పాల్వంచ పట్టణంలోని కొమ్ముగూడెం ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్స్ మంగళవారం సందర్శించి అక్కడ విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎఫ్ ఎల్ ఎస్ సర్వే పరీక్షలను పరిశీలించారు.అదేవిధంగా మధ్యాహ్న భోజనం అమలును పరిశీలించి మెనూ పాటించక పోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తప్పనిసరిగా ప్రతిరోజు అన్ని పాఠశాలలలో మెనూ ప్రకారమే నాణ్యత కల్గిన మధ్యాహ్న భోజనంను పిల్లలకు అందేలా ప్రధానోపాధ్యాయులు నిరంతరం పరిశీలన చేయాలని సూచించారు.తరగతి గదిలో పిల్లల సామర్థ్యాలను పరిశీలించి, విద్యార్థుల స్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజ శేఖర్, కమ్యూనిటీ మోబిలైజషన్ అధికారి యస్ కె. సైదులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎఫ్ ఎల్ ఎస్ ర్వే వాలంటీర్స్ పాల్గొన్నారు.

## 13వ వేతన ఒప్పంద కాలం ముగిసింది

- పెండింగ్ సమస్యలు పరిష్కారం కాలేదు
- ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఐటీసీలో కార్మికుల నిరసన



**బూర్గంపహాడ్, మార్చి 31 (ప్రజా జ్యోతి):** కార్మికుల హక్కుల కోసం కార్మిక సంఘాలు ఎన్నో పోరాటాలు చేస్తున్నా ఐటీసీ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని... 13వ వేతన ఒప్పంద కాలం ముగిసినా ఆ వేతన ఒప్పందంలో పెండింగ్ సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం ఐటీసీ కర్మాగారంలో అడ్మిన్ బ్లాక్ వద్ద కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డిలు మాట్లాడుతూ 13వ వేతన ఒప్పందంలో రాసుకున్న పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించడంతో పాటు 14వ వేతన ఒప్పందంలో రూ.22వేలు వేతన ప్యాకేజీతో పాటు 100శాతం మెడికల్, 12లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ సాధించాలని, 12వ వేతన ఒప్పందంలో రాసిన విధంగా బదిలీ కార్మికులకు సీనియారిటీ ప్రకారం పర్మినెంట్ విధానం చేపట్టాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. 13వ వేతన ఒప్పందాన్ని ఇన్స్టీం అగ్రిమెంట్ అని చెప్పి ప్రస్తుత గుర్తింపు సంఘం ఆ వేతన ఒప్పందంలో రాసుకున్న సమస్యలను నేటికీ పరిష్కరించలేదని ఇది ఆ సంఘం బాధ్యతా రాహిత్యమేనన్నారు. మెడికల్ విషయంలో ఏ మాత్రం తేడాలు వచ్చినా కార్మికులు తీసుకునే నిర్ణయాలకు యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాల్సిందేనని హెచ్చరించారు. త్వరితగతిన పెండింగ్ సమస్యలను పూర్తిచేసి కార్మికులకు అవసరమైన నూతన క్వార్టర్లు తదితర బెనిఫిట్స్ కల్పించాలని, 30అంశాలపై నిరసన చేపట్టడం జరిగిందని, ఈ అంశాలకు సంబంధించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులతో పాటు కార్మిక సంఘాల నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలి



**ఇల్లందు, మార్చి 31, ప్రజాజ్యోతి:** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని బిఆర్ఎస్ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, జిల్లా నాయకుడు సిలువేరు సత్యనారాయణ లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు లపై ఇల్లందు కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాయకుల పనితీరు మాట విధానం ఏ విధంగా ఉంది కొత్తగా అధికారంలోకి వచ్చిన మీ కాంగ్రెస్ పార్టీ నాయకుల మాట విధానం ఏ విధంగా ఉందో ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజా పాలన అని చెప్పుకుంటూ మాటలతోనే బురిడీ కొట్టించే పరిపాలన చేస్తున్నారే తప్ప ఎక్కడ కూడా ప్రజలకు ఉపయోగకరమైన పని కానీ ప్రజలు మెచ్చే విధమైన భాష కానీ మాట్లాడిన దాఖలాలు లేవని విమర్శించారు. రాఘవ కన్స్ట్రక్షన్ గొప్ప గొప్ప ప్రాజెక్టులు నిర్మించిందని అనడం సరి కాదన్నారు. ఇప్పటికైనా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిబిజికెఎస్ ఇల్లందు ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాఫర్ హుస్సేన్, మాజీ వార్డు కౌన్సిలర్ తోట లలితా శారదా, నాయకులు అజ్మీరా బావ్ సింగ్ నాయక్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, చాంద్ పాషా, మీర్జా బేగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్లు,క్లీనర్ ల జనరల్ బాడీని విజయవంతం చేయాలి

- టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి పాయం వేంకన్న పిలుపు




**టేకులపల్లి,మార్చి31,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల సుక్కాలబోడు స్టేజి వద్ద ఉన్న టిప్పర్ లారీ అసోసియేషన్ ఆఫీస్ లో మంగళవారం తెలంగాణ పోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న విలేకరుల సమావేశంలో పాల్గొని, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 2వ తేదిన లారీ అసోసియేషన్ ఆఫీస్ ప్రగాణంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ టేకులపల్లి బ్రాంచ్ కమిటీ నిర్మాణ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో టిప్పర్ డ్రైవర్లు,క్లీనర్లు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్,ఈసం సురేందర్, మేకల కృష్ణ,ఎర్రి పూతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై ఐటీసీ యాజమాన్యానికి పట్టింపులేదు



**బూర్గంపహాడ్, మార్చి 31 (ప్రజా జ్యోతి ):** ఐటీసీ కర్మాగారంలో శ్రమను నమ్ముకుని పనిచేస్తున్న కార్మికుల సమస్యలంటే ఐటీసీ యాజమాన్యానికి పట్టింపులేదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో–కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బెల్లం నాగయ్య, ఎస్ కే యాకూబ్పాషా మండిపడ్డారు. ఐటీసీ ఎదుట గత 6 రోజులుగా కార్మిక హక్కులను కాపాడాలని, సమస్యలు పరిష్కరించాలని నిరసనలు చేస్తున్నా కనీసం ఐటీసీ యాజమాన్యం కార్మికుల ఇబ్బందులను గుర్తించడంలేదని మండిపడ్డారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనను ఎంతవరకైనా తీసుకుపోతామని హెచ్చరించారు. 6వ రోజు దీక్షలో కాంట్రాక్టు కార్మికులు దారా రాము, ఈతకోటి జాన్సన్, చామకూరి నవీన్ లు కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన వార్డుమెంబర్ కొమరం సావిత్రి సంఘీభావం తెలిపి కార్మికులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ రిలేదీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు సింగారపు సతీష్, కందాల వెంకటరెడ్డిలతో పాటు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కుంజా ధర్మా



**భద్రాచలం టౌన్, మార్చి 31 ప్రజా జ్యోతి** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కుంజా ధర్మా, పొడియం బాలరాజు నియమితులయ్యారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర కార్యవర్గాన్ని బలోపేతం చేసే దిశగా ఈ నియామకాలు జరిగాయి. తమపై నమ్మకం ఉంచి రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావుకు, రాష్ట్ర నాయకత్వానికి మరియు జిల్లాలోని ముఖ్య నాయకులకు వారు ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి జిల్లాలో బిజెపిని క్షేత్రస్థాయి నుంచి మరింత పటిష్టం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, గ్రామ స్థాయి నుండి పార్టీ విస్తరణకు శ్రమిస్తూ రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ నియామకం పట్ల జిల్లాలోని బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# దంతెవాడలో ఐదుగురు మావోయిస్టుల లొంగుబాటు

- లొంగిపోయిన వారిపై తొమ్మిది లక్షల రివార్డ్



**చర్ల, మార్చ్ 31:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని దంతేవాడ లో మంగళవారం కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల నిర్మూలనకు విధించిన గడువు చివరి రోజున దంతేవాడలో ఐదుగురు నక్సలైట్లు లొంగిపోయారు .తొమ్మిది లక్షల రూపాయల రివార్డు ఉన్న ఈ ఐదుగురు నక్సలైట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ పి., సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డీఐజీ రాకేష్, దంతేవాడ కలెక్టర్ దేవేశ్ కుమార్ ధ్రువ్‌ల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్లలో భైరామ్‌గఢ్ ఏరియా కమిటీ సభ్యుడు సోమెన్ కడ్తీ ప్రముఖంగా ఉన్నాడు. సదరు నక్సలైట్ నాయకుడు బీజాపూర్ జిల్లాలోని మిర్తూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెర్లీ నివాసి. ఈ నాయకుడిపై రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల రివార్డును ప్రకటించింది. ఈ జాబితాలో భైరామ్‌గఢ్ ఏరియా కమిటీ పార్టీ సభ్యుడు లఖ్మా పోయం కూడా ఉన్నారు. ఈ నక్సలైట్ బీజాపూర్ జిల్లా, మీర్తూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెచపాల్ నివాసి. ఈ నాయకుడి కోసం రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల రివార్డును ప్రకటించింది. భైరామ్‌గఢ్ ఏరియా కమిటీ పార్టీ సభ్యురాలు సరితా పోయం కూడా లొంగిపోయి జన జీవన స్రవంతిలో చేరారు. ఈ నాయకురాలు బీజాపూర్ జిల్లా, జాంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని హింగం నివాసి. జోగి కల్ము కూడా ఇంటికి తిరిగి వచ్చాడు.
నాయకుడు బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేంద్ర నివాసి. గంగులూరు ఏరియా కమిటీ పార్టీ సభ్యుడు మోతీ ఓయం కూడా లొంగిపోయారు. నక్సలైట్ నాయకుడు బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పిడియా నివాసి. పార్టీ సభ్యులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల రివార్డును రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

## జిల్లా జడ్జిను మర్యాదపూర్వకంగా కలిసిన దమ్మపేట బార్ అసోసియేషన్

- కోర్టు సమస్యలపై వినతి



**దమ్మపేట మార్చి.31, (ప్రజాజ్యోతి ):** కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ వసంత్ పాటిల్  ను దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఇటీవల ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీ మోహన్, వైస్ ప్రెసిడెంట్ ముప్పిడి శ్యామ్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి లక్కినేని నరేంద్ర బాబు, కార్యదర్శి తుమ్మ రాంబాబు, కోశాధికారి తామ బాలరాజు ఈ సందర్భంగా పాల్గొన్నారు.కార్యక్రమంలో న్యాయవాదులు షేక్ దర్గావాలి, కాలం సంధ్యా రాణి, నల్లపు ఉదయ్ కుమార్, గోళ్ళ భవానీ కృష్ణ యాదవ్, గద్దల అప్పారావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోర్టుకు అవసరమైన సిబ్బంది నియామకం, మౌలిక వసతులు, పెండింగ్ సమస్యలపై ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు బార్ ప్రతినిధులు తెలిపారు.

## గాయత్రి ఆశ్రమంలో గురూజీ జన్మదిన వేడుకలు

- రిటైర్డ్ ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం – ఆధ్యాత్మిక సందేశాలు





**దమ్మపేట మార్చి.31, (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల కేంద్రంలోని శ్రీ గాయత్రి ఆశ్రమంలో వ్యవస్థాపకులు ప్రేమ్ సుస్థిర గురూజీ 65వ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులతో 'ఆత్మీయ స్పర్శ' కార్యక్రమం ఏర్పాటు చేశారు. హనుమాన్ చాలీసా భక్త బృందం, రామదండు సభ్యులు, గాయత్రి అమ్మవారి భక్తులు పాల్గొని భక్తి వాతావరణాన్ని సృష్టించారు. గురూజీ మాట్లాడుతూ ఆశ్రమం 2001లో స్థాపించబడిందని, 2026 జూన్ 23, 24 తేదీల్లో సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి స్టీల్ పాత్రల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. సమాజంలో పెద్దలను, మహిళలను గౌరవించే విలువలు తగ్గిపోతున్నాయన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక చరిత్రను ప్రస్తావిస్తూ ఆదిశంకరాచార్యుల సేవలను గుర్తుచేశారు. అలాగే ఆశ్రమంలో మహావతార్ బాబాజీ విగ్రహాన్ని ప్రతిష్టించినట్లు తెలిపారు. ఏప్రిల్ 16న ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా భక్త బృంద సభ్యులకు సన్మానం చేయడంతో పాటు రావెల్లి అజయ్ కుమార్, అద్దంకి లక్ష్మీనారాయణలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.కార్యక్రమంలో పలువురు రిటైర్డ్ ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు.

## ముగిసిన పశువుల సంత పాట





**చర్ల, మార్చ్ 31:(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో మంగళవారం పంచాయితీ సంతపాకలో పశువుల సంత వేలం పాట పంచాయతీ సెక్రటరీ సురేష్ ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు ఆధ్వర్యంలో నిర్వహించారు .పశువుల సంత పాటను లక్ష్మీ కాలనీకి చెందిన  రామ కృష్ణ 25.60లక్షలకు  సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయితీ సెక్రటరీ సురేష్ మాట్లాడుతూ గత నాలుగుసార్లుగా వాయిదా పడుతున్న పశువుల సంత పాట మద్దతు ధర  లేనందుగా వాయిదా వేస్తూ ఉన్నామని అదే సందర్భంగా మంగళవారం పశువుల సంత వేలంపాట నిర్వహించామని ప్రభుత్వ మద్దతు ధర రానప్పటికీ  మిగిలిన వారెవరు మద్దతు ధరకి  పాట  పాడేందుకు ముందుకు రాకపోవడంతో పాడిన మొదటి పాటదారునికి పశువుల సంత వేలం పాటను ఇచ్చామని అన్నారు. పంచాయతీ నిబంధనల ప్రకారం గడుగులోపున 80 శాతం పాట పాడిన పాట దారుడు పంచాయతీ కార్యాలయంలో డబ్బులు చెల్లించాలని   కట్టని యెడల తాను డిపాజిట్ చేసిన సొమ్ము పంచాయతీ అకౌంట్లోకి వెళుతుందని తదనంతరం  రెండవ పాటదారునకి సంత వేలం పాట వెళుతుందని అతను కూడా పంచాయతీ నిబంధనల ప్రకారం 80% డబ్బులను కార్యాలయంలో కట్టాలని వారు కట్టని యెడల వారు డిపాజిట్ చేసిన అమౌంట్ పంచాయితి అకౌంట్ లోకి వెళుతుందని అన్నారు. వారు కట్టని ఎడల పాడిన పాటను రద్దుచేసి తిరిగి మళ్లీ పాట పెట్టడమా లేదా అని అధికారులతో చర్చించి నిర్ణయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్ ,ఉప సర్పంచ్ కాపులు కృష్ణార్జునరావు ,పంచాయితి సిబ్బంది ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యుడికి ఘన సన్మానం



**భద్రాచలం, మార్చి 31, ప్రజా జ్యోతి:** తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికై తొలిసారిగా భద్రాచలానికి విచ్చేసిన చలకాని వెంకట్ యాదవ్‌ను భద్రాచలం బార్ అసోసియేషన్ మంగళవారం సాయంత్రం ఘనంగా సన్మానించింది.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన వెంకట్ యాదవ్ భద్రాచలం బార్‌ను సందర్శించడం సంతోషకరమని తెలిపారు. ఆయన నాయకత్వంలో న్యాయవాదుల సంక్షేమం మరింత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం వెంకట్ యాదవ్‌కు శాలువా, పూలమాలతో సత్కారం చేశారు.అలాగే, ప్రస్తుత కార్యవర్గ పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విశేష సేవలు అందించిన కోట దేవదానంను స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యుడు వెంకట్ యాదవ్ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవదానం మాట్లాడుతూ తన పదవీకాలంలో సహకరించిన కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్, జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసచారి, లేడీ ప్రతినిధి ఎం తరుణి, సీనియర్ న్యాయవాదులు గోడపర్తి నాగరాజు, రావి రామ్మోహన్, పి సోమరాజు, పేరాల వెంకటేశ్వర్లు, ఏ సత్యనారాయణ, డి సంధ్య, ఎస్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటిపై విషప్రచారం ఆపాలి: సర్పంచ్ పూర్ణ నాయక్ హెచ్చరిక



**లక్ష్మీదేవిపల్లి, మార్చి 31 ( ప్రజాజ్యోతి )** వట్టినాగులపల్లి భూ వివాదానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని స్థానిక భూయజమానులు స్పష్టం చేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ నాయకులు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని రేగళ్ల పెద్దతండా సర్పంచ్ లావుడ్య పూర్ణ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పేరును, రాఘవ కన్స్ట్రక్షన్స్‌ను అనవసరంగా వివాదంలోకి లాగితే సహించేది లేదని హెచ్చరించారు. తప్పుడు ఆరోపణలు కొనసాగితే బీఆర్ఎస్ నేతల ఇళ్లను ముట్టడి చేస్తామని స్పష్టం చేశారు.

## జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పరీక్షలు నిర్వహణ




**కొత్తగూడెం, మార్చి 31 ( ప్రజాజ్యోతి )** కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మంగళవారం తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపిక పరీక్షలను నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు పలు శారీరక దృఢత్వం మరియు నైపుణ్యాల ఆధారిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎత్తు, బరువు కొలతలతో పాటు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6×10 మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ తదితర విభాగాలలో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన మొదటి పది స్థానాల్లో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి, మొత్తం 20 మందిని వచ్చే నెల సికింద్రాబాద్ హకీంపేటలో గల రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలో జరిగే తుది ఎంపికలకు పంపించనున్నట్లు జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ నరేష్, కోచ్ మల్లికార్జున్, మంగీలాల్, స్టెల్లా, వేణు గోపాల్, యుగంధర్, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సత్కారం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 31, ప్రజా జ్యోతి:** పోలీసు శాఖలో దీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం ఘనంగా సత్కరించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఇద్దరు ఎస్సైలు, ఒక ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌ను శాలువాలు, పూలమాలతో సత్కరించారు.37 సంవత్సరాలు సేవలందించిన కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై మీర్జా కమల్లా బేగ్, 37 సంవత్సరాలు పనిచేసిన దమ్మపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై వంక రామరాఘవయ్య, 36 సంవత్సరాలు సేవలందించిన జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పరిశిక మల్లికార్జున రావు మంగళవారం పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన అధికారులు తమ శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖలో వారి అనుభవాలు కొత్తగా చేరిన అధికారులకు, సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బంది ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం వ్యాయామం, యోగా, ధ్యానం వంటి అలవాట్లు పాటించాలని సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. వారికి ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని కార్యాలయ సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్యా నాయక్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్ , వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల నిరసన

- •ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు



**చర్ల, మార్చ్ 31 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం చర్ల మండల ఆశ వర్కర్లు నిరసన తెలియచేసారు . మండల ఆశ వర్కర్ల యూనియన్ మండల కార్యదర్శి . ఏం సుజాత. పీ వరలక్ష్మి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రలో సుమారు 28 వేల మంది ఆశ వర్కర్లు గత 20 సం నుండి పేద ప్రజలకు ఆరోగ్యం సేవలందిస్తున్నారు నేటికీ వీరికి ఎలాంటి చట్టం బద్దం సౌకర్యం లేక అనేక ఇబ్బంది ఏదుర్కొంటున్నారు. కనీసం ఫిక్సడ్ వేతనం కూడా ఇప్పటికి వరకు నిర్ణయం చేయలేదు ఆశ వర్కర్లు సమస్య పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ నుండి,సుమారు 15 రోజులు రాష్ట్ర వ్యాప్తింగా ఆశా వర్కర్స్ నిరవధిక సమ్మె చేసారు 3 నెలలు పెండింగ్ పారితోషికలు వెంటనే చెల్లించాలి అని 2022నుండి 2025 వరకు నాలుగు సం లెప్రసీ సర్వే డబ్బులు పల్స్ పోలియో ఏలక్షన్ డ్యూటీ డబ్బులు చెల్లించాలి ఎగ్జామ్ డ్యూటీలను డబ్బులు చెల్లించాలి అని గతంలో ఇచ్చిన హామీల ప్రకారంగా 50 లక్షలు ఇన్సూరెన్స్ కి ఇవ్వాలని డిమాండ్ చేశారు . వెంటనే జి. ఓ. లు ఇవ్వాలి అని పి.ఎఫ్. ఇ. ఎస్ ఐ ఉద్యోగ భద్రత కల్పించాలి అని గతంలో ఇచ్చిన హామీలు ప్రకారము ప్రతి ఆదివారం పండగ సెలవులు నిర్ణయం ఇస్తూ ఉత్తరవులు జారీ చేయాలి అని రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు చెల్లించాలని ఇస్తున్న పారిదోషకం సగం పెన్షన్ నిర్ణయం చేయాలి అని మా ఆశా వర్కర్లు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తుండగా ఎక్కడికి అక్కడికి పోలీసులు అడ్డుకోవడం అనుమతి ఇచ్చి వెంటనే మళ్ళీ చివరికి ఆశ వర్కర్ పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకుపోయి నిర్బంధించారు అని అన్నారు .ప్రజాస్వామ్యంలో ఇది విరుద్ధమని కనీస వేతనం 18000 ఇవ్వాలని కోరారు కోరుతూ చర్ల మండలం శ్రీనివాస్ ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ డిమాండ్స్ అన్నిటిని మాపై అధికారులు దృష్టికి తీసుకెళ్తామని అమలు అయ్యే విధంగా చూస్తామని ఆశ వర్కర్లతో తహసీల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ రామారావు రైతు సంఘం మండల కార్యదర్శి. కారం నరేష్ గిరిజన సంఘం జిల్లా నాయకుడు శ్యామల వెంకట్ సి ఐ టి యు ఆశ వర్కర్లు .సుజాత.చంద్ర కళ సబితా. వరలక్ష్మి . రాంబాయి.నిర్మల. సమ్మక్క. పద్మావతి. దేవాయని. ఉషారాణి. చంద్రమ్మ. సుశీల. లక్ష్మి బాయి రమాదేవి కమల. తిరుపతిమ్మ. పార్వతి. హేమావతి తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 31, ప్రజా జ్యోతి:** జూలూరుపాడు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాల మరియు పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల విద్యాస్థాయి, ఆహార నాణ్యత, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతులు, పరిపాలనా వ్యవస్థపై సమగ్రంగా పరిశీలించారు.మొదటగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్ ఎనిమిదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న టిఫిన్, భోజన నాణ్యతపై ఆరా తీశారు. మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అని పరిశీలించారు. ఇంగ్లీష్ పాఠ్యపుస్తకం చదివించి విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. సిలబస్ పూర్తి స్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.డైనింగ్ హాల్, కిచెన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్, వడ్డనకు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బీట్‌రూట్ వంటి కూరగాయలు అందించకపోవడంపై సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు నాణ్యమైన, తాజా కూరగాయలతో ఆహారం అందించాలని ఆదేశించారు.విద్యార్థులు చేతులు శుభ్రపరచుకునే ప్రదేశంలో ట్యాపులు లేకపోవడంపై వివరణ కోరారు. పాఠశాలలో గ్యాస్ సదుపాయం, సిలిండర్ల లభ్యత, వంట సిబ్బంది సంఖ్య, నెలవారీ వ్యయాలపై వివరాలు తెలుసుకున్నారు. పనిచేయని ఆర్.ఓ ప్లాంట్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తక్కువ వ్యయంతో మరమ్మతులు చేయవచ్చని ఉన్నప్పటికీ బయట నుంచి నీటి సరఫరా కొనసాగించడం ఎందుకని ప్రశ్నించారు. అనవసర ఖర్చులను తగ్గించి నిర్వహణ నిధులను విద్యార్థుల సౌకర్యాల కోసం వినియోగించాలని సూచించారు. ఒక వారం రోజుల్లో ఆర్.ఓ ప్లాంట్‌ను మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు.పాఠశాలలో సరుకుల సరఫరా విధానం, ఏఎన్ఎం అందుబాటు, రాత్రి డ్యూటీ సిబ్బంది, డ్యూటీ షెడ్యూల్, విద్యార్థుల టైమ్ టేబుల్‌ను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మజ పాఠశాలలో 166 మంది విద్యార్థులు, జూనియర్ కళాశాలలో 92 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు.అనంతరం పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ తరగతి గదులను పరిశీలించి ఏడవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ఆహార నాణ్యతపై ఆరా తీశారు. పాఠశాలలో మొత్తం 450 మంది విద్యార్థులు ఉన్నట్లు ప్రధానోపాధ్యాయులు సుభద్ర తెలిపారు.భోజనశాల, కిచెన్ షెడ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహారాన్ని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన కూరగాయలు దుర్వాసన రావడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుళ్లిన కూరగాయలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను సూచించారు. వంటకు నాణ్యమైన, తాజా కూరగాయలనే వినియోగించాలని స్పష్టం చేశారు.స్టోర్ రూమ్‌లో నిల్వ ఉన్న బియ్యం తదితర సరుకులను పరిశీలించి వాటి నాణ్యతపై విచారణ చేశారు. ఆర్.ఓ ప్లాంట్‌ను తనిఖీ చేసి తాగునీటి సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు యూనిఫార్ములు, నైట్ డ్రెస్సులు, క్రీడా దుస్తులు సమయానికి అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠ శాల లో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, వాటిని వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని లేదా అవసరం లేకపోతే తొలగించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహారం తప్పనిసరిగా అందించాలన్నారు. పాఠశాలల్లో శుభ్రమైన త్రాగునీరు, పరిశుభ్రతపై నిర్లక్ష్యం సహించబోమన్నారు. పనిచేయని ఆర్.ఓ ప్లాంట్లు, బయోమెట్రిక్ యంత్రాలను వెంటనే సరిచేయాలని, అనవసర ఖర్చులను తగ్గించి విద్యార్థుల సౌకర్యాల అభివృద్ధికి నిధులు వినియోగించాలని సూచించారు.ఈ తనిఖీలలో తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో మహాలక్ష్మి పథకం విజయోత్సవ అభినందన సభ



**భద్రాచలం టౌన్, మార్చి 31 , ప్రజాజ్యోతి** భద్రాచలంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో మంగళవారం మహాలక్ష్మి పథకం విజయోత్సవ అభినందన సభ డిపో మేనేజరు పి. జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మహిళలు సామాజిక, ఆర్థిక సాధికారతకు తోడ్పాటు అందుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం ద్వారా 290 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదు అయ్యాయని, మహిళలు దాదాపు రూ.10 వేల కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకున్నట్లు గణాంకాలు ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం ఆర్టీసీ బస్సులను ప్రతి రోజు వినియోగిస్తున్న మహిళ ప్రయాణీకులలో ఆశాలత, మణి, బత్తుల పద్మ, సంధ్య, శిరీషలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో ఎంఎఫ్ శ్రీనివాస్, సీఐ విజయశ్రీ, అల్లం నాగేశ్వరరావు, వీర వెంకన్న, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలం వాహన ఆశీలు వేలంపాట రూ.1.15 కోట్లకు ఖరారు

- పాటను దక్కించుకున్న సోడే రామారావు



**భద్రాచలం టౌన్ , మార్చి 31 , ప్రజాజ్యోతి** భద్రాచలంలో వాహన ఆశీలు వేలంపాటను సోడే రామారావు అనే వ్యక్తి రూ.1.15 కోట్లకు దక్కించుకున్నారు. ఇప్పటికే రెండుసార్లు వేలంపాట వాయిదా పడగా మంగళవారం మూడోసారి వేలంపాటను నిర్వహించగా పట్టణవాసులంతా ఈ వేలంపాటను ఆసక్తిగా తిలకించారు. వేలంపాట నిర్వహణకు ముందు గ్రామ పంచాయతీ పాలక వర్గసభ్యుల సర్పంచ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమయంలో సీపీఎం, టీడీపీ, బీఆర్ఎస్ వార్డు సభ్యులు వేలంపాట సిండికేట్‌ను అడ్డుకోవాలని గ్రామ పంచాయతీ ఆదాయంకు గండికొట్టే చర్యలను ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. అనంతరం పట్టణ ప్రజలు, అధికారులు, గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యుల మధ్య వేలంపాటను నిర్వహించారు. గంటపాటు వేలంపాటలో ఏడుగురు వ్యక్తుల మధ్య పోటీ జరగ్గా జరగ్గా చివరకు రూ.1.15 కోట్లకు సోడే రామారావు పాటను దక్కించుకున్నారు. ఈ వేలంపాట నేటి నుంచి 2027 మార్చి 31 వరకు అమల్లో ఉంటుంది.

